POSTAL LICENSE NO : TEN/RV/04/2023-2025
R.N.I. No. APTEL/2021/83298



చీఫ్ ఎడిటర్: కంకిపాటి రమేష్ కుమార్

# రాష్ట్ర వార్త

Rastra Vartha

రాజకీయ, సాంఘిక సమగ్ర వారపత్రిక

Cell : 77999 27776 www.rastravartha.online mail id : rastravartha@gmail.com

సంపుటి : 5 | సంచిక :14 | 18-4-2024 నుండి 24-4-2025 వరకు | తెనాలి | ఎడిటర్ : కె. రమేష్ కుమార్ | పేజీలు : 8 | వెల : 2/-

## రాష్ట్ర పునర్నిర్మాణానికి
# అండగా నిలవండి

-రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూసి ఆర్థిక సాయం అందించండి...
-స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వండి
-రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని అండగా నిలవాలని
16వ ఆర్థిక సంఘాన్ని కోరిన ముఖ్యమంత్రి
-16వ ఆర్థిక సంఘానికి స్వయంగా స్వాగతం పలికిన ముఖ్యమంత్రి చంద్రబాబు
-రాష్ట్ర పురోగతిపై ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించిన సిఎం
-రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శన
-రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌కు ఆర్థిక సంఘం ప్రశంస... ప్రధానికి వివరించారా అని ఆరా తీసిన అరవింద్ పనగారియా

అమరావతి, రాష్ట్రవార్త :

రాష్ట్రానికి వచ్చిన 16వ ఆర్థిక సంఘానికి సీఎం చంద్రబాబు నాయుడు వివిధ అంశాలపై వీడియో ప్రజంటేషన్ ఇచ్చారు. వీటిలో ఏపీ ఏపీ వృద్ధికి అనుకూలతలు, స్వర్ణాంధ్ర-2047 విజన్, వినూత్న కార్యక్రమం పీ4 వంటి తదితర అంశాలు ఉన్నాయి.



**ఏపీ వృద్ధికి అనుకూలతలు..**

అతిపెద్ద తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ తూర్పు దేశాలకు గేట్‌వేగా ఉంది. 3 పారిశ్రామిక కారిడార్లు, విశాఖ-చెన్నయ్, చెన్నై-బెంగళూరు, బెంగళూరు-హైదరాబాద్ కారిడార్లు ఉన్నాయి. 6 పోర్టులు, 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దేశ ఎగు మతుల్లో 5.8శాతం రాష్ట్రం నుంచే అవుతు న్నాయి. బ్లూ ఎకానమి, ఐటీ, నాలెడ్జ్ ఎకానమి, క్వాంటమ్ వ్యాలీ, డ్రోన్, ఐఓటీ, బ్లాక్ చెయిన్ వంటి మిగతా 2లో...

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు ప్రతిష్ఠాత్మక అవార్డు

### యంగ్ గ్లోబల్ లీడర్స్ అవార్డుకు ఎంపికైన కేంద్ర మంత్రి

### ప్రపంచవ్యాప్తంగా 50 మంది ఎంపిక

### భారత్ నుంచి మొత్తం ఏడుగురికి అవార్డు



న్యూఢిల్లీ:తెలుగుదేశం సీనియర్ నాయకుడు, కేంద్ర మంత్రి కింజ రాపు రామ్మోహన్ నాయుడును ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అవార్డు వరించింది. 'ది ఫోరం ఆఫ్ యంగ్ గ్లోబల్ లీడర్స్' సంస్థ అవార్డుకు కేంద్ర మంత్రి ఎంపికయ్యారు. ప్రపంచవ్యాప్తంగా 50 దేశాలకు చెందిన 116 మందిని ఈ అవార్డులకు ఎంపిక చేయగా.. ఈ జాబితాలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో పాటు మరో ఆరుగురు భారతీయులు చోటు దక్కించుకున్నారు. వేర్వేరు రంగాల్లో తమదైన ముద్ర వేసి, ప్రపంచ స్థితిగతుల అభివృద్ధికి కృషి చేసిన 40 ఏళ్ల లోపు వ్యక్తులను యంగ్ గ్లోబల్ లీడర్స్ సంస్థ అవార్డులతో సత్కరిస్తుంది.

**అవార్డుకు ఎంపికైన భారతీయులు వీరే..**

కింజరాపు రామ్మోహన్ నాయుడు- భారత పౌర విమానయాన శాఖ మంత్రి

అనురాగ్ మాలూ- పర్వతారోహకుడు, వ్యవస్థాపకుడు & ఓరోఫైల్ వెంచర్స్ లో కీనోట్ స్పీకర్

రితేష్ అగర్వాల్- ఓయో హెటల్స్ అండ్ హెూమ్స్ వ్యవస్థాపకుడు, గ్రూప్ సీఈవో

నిపున్ మల్హోత్రా- నిప్మాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మిగతా 3లో...

## "భారత వాహిణి" మొబైల్ యాప్‌ను ఆవిష్కరించిన
# కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్






హైదారాబాద్, రాష్ట్రవార్త : భారతి సేవా ట్రస్ట్ యాజమాన్యం వారు రూపొందించిన "భారత వాహిణి" మొబైల్ యాప్ ను శ్రీ. బండి సంజయ్ గారు, (మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్ హెూమ్ అఫైర్స్) ఆవిష్కరించటం జరిగింది. హైదరాబాద్ నిజాంపేట్ లోని శ్రీరామ్ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి కుందుర్తి ఇండియన్ శర్మ ఈ యాప్ ను రూపొందించటం విశేషం. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.... ఆధునిక సమాజంలోని యువతీ యువకులకు సనాతన ధర్మంలోని ఎన్నో సూక్ష్మ విషయాలను వివరాత్మకంగా అందించటానికి ప్రారంభించిన ఈ "భారత వాహిణి మొబైల్ యాప్" హిందూ బంధువులందరికీ సనాతన ధర్మాన్ని గురించి తెలుసుకోవటానికి మార్గదర్శకంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా... భారతి సేవా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్. శివ సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ... సనాతన హిందూ సంప్రదాయంలో భాగమై ఈ ఆధునిక సమాజానికి తెలియని, 50 మందికి పైగా... భారతీయ ఋషి శాస్త్రవేత్తల చరిత్రలతో పాటు, భగవద్గీత- 18 అధ్యాయాలు, వాల్మీకి రామాయణం - 07 కాండలు, మహా భారతం - 18 పర్వాలు మరియు అష్టాదశ పురాణాలు, హిందూ దేవీ దేవతల %వ్రీ%3 స్తోత్రాలు ఈ "భారత వాహిణి" మొబైల్ యాప్" లో అందుబాటులో ఉన్నట్లుగా తెలిపారు. అలాగే, యాభైకి పైగా, యోగాసనాల వివరణ మరియు ప్రాక్టీస్ వీడియోలు, అలాగే, అనేక వ్యాధుల నివారణకు ఉపయోగపడే ఆయుర్వేద చిట్కాలు, ప్రఖ్యాత దక్షిణ భారత దేవాలయాలు, మరియు, వందకుపైగా ఉన్న, ఉత్తర భారత దేవాలయాల గురించిన పూర్తి సమాచారం, ఈ "భారత వాహిణి మొబైల్ యాప్"లో పొందుపరచినట్లుగా తెలియచేసారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ, కన్నడ మరియు తమిళ భాషలలో ఈ "భారత వాహిణి మొబైల్ యాప్"ను ఉపయోగించవచ్చని, ఈ భారత వాహిని మొబైల్ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుండి ఇన్ - స్టాల్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

# రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవండి

(మొదటిపేజీ తరువాయి)

నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకోవడం లో రాష్ట్రం ముందుంది. గ్రీన్ హైడ్రోజన్, సోలార్, అమోనియా... ఇలా గ్రీన్ ఎనర్జీకి ఏపీ హబ్‌గా ఉంది. అటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాలు అమరావతికి చేరువలో ఉన్నాయి. ఈ నాలుగు నగరాలను కలుపుతూ దక్షిణ భారతదేశం మరింత అభివృద్ధి చెందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తే వికసిత్ భారత్ లక్ష్యంలో భాగం అవుతుంది.

**స్వర్ణాంధ్ర-2047 విజన్..**

భారతదేశాన్ని 2047 కల్లా వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు విజన్ రూపొందించుకున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తున్నాం. ప్రతి కుటుంబానికి కనీస అవసరాలు తీర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ప్రతి ఒక్క కుటుంబానికి సొంతిళ్లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, కుళాయి కనెక్షన్, వంటగ్యాస్, సమృద్ధిగా విద్యుత్ సరఫరా, హైస్పీడ్ ఇంటర్నెట్ అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అటు గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు, విద్యుత్ ఆదా చేసే వీధి లైట్లు, పాఠశాలలు, ఆరోగ్యకేంద్రాలు బలోపేతం చేసేలా చర్యలు చేపట్టాం.

**వినూత్న కార్యక్రమం పీ4..**

జీరో పావర్టీ లక్ష్యంగా సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను అత్యున్నత స్థానంలో ఉన్న 10 శాతం మంది సంపన్నులు ఆదుకునే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. సమాజంలో అసమానతలు తొలిగేలా చేయా లన్నది ప్రభుత్వ సంకల్పం. జనాభా వృద్ధిపైనా దృష్టి సారించాం.

**స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలు..**

ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధించి 2047 కల్లా 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ అవతరించేలా కృషి చేస్తున్నాం. అలాగే తలసరి ఆదాయం 42,000 వేల డాలర్లకు చేరడంతో పాటు ఎగుమతులు 450 బిలియన్ డాలర్లు, సగటు జీవిత కాలం 85ఏళ్లు, అక్షరాస్యత 100 శాతం సాధించడం, నిరుద్యోగ రేటు 2 శాతానికి మించకుండా అభివృద్ధి చెందేలా చూస్తున్నాం.

**రూ.40 లక్షల కోట్ల పెట్టుబడులు అవసరం..**

ప్రస్తుతం జీఎస్డీపీ రూ.18.25లక్షలకోట్లు ఉండగా... 2028-29 నాటికి రూ.29.29లక్షల కోట్లకు చేరుకోవాలనేది లక్ష్యం. ఇది సాకారం కావాలంటే 2029 కల్లా రూ.40లక్షల కోట్ల పెట్టుబడులు రావాల్సి ఉంది.

**2014-15 నాటికి వివిధ రంగాల వాటా..**

2014లో రాష్ట్ర విభజనతో ఆదాయ వనరులు అన్నీ తెలంగాణకు వెళ్లాయి. కేవలం ప్రాథమికరంగంపైన మాత్రమే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ ఆధారపడాల్సి వచ్చింది. 2014లో ఏపీకి 31 శాతం ఆదాయం ప్రధానంగా వ్యవసాయ రంగం నుంచి వస్తే, తెలంగాణ రాష్ట్రానికి 16 శాతం మాత్రమే ఆదాయం వచ్చింది. అలాగే పరిశ్రమల రంగం నుంచి ఏపీకి 25 శాతం, తెలంగాణకు 22 శాతం, సేవల రంగం నుంచి ఏపీకి 44 శాతం, తెలంగాణ 61 శాతం వాటా ఉంది.

**2023-24 నాటికి వివిధ రంగాల వాటా..**

2023-24 నాటికి ఏపీ ఆదాయంలో వ్యవసాయ రంగం వాటా 34 శాతం ఉంటే, భారతదేశానికి 20 శాతం, తెలంగాణకు 15శాతం ఉంది. ఏపీలో పరిశ్రమల రంగం వాటా 24శాతం ఉంటే, భారతదేశంలో 26 శాతం, తెలంగాణలో 18 శాతం ఉంది. ఏపీలో సేవలరంగం వాటా 42శాతం ఉంటే, భారతదేశంలో 54 శాతం, తెలంగాణలో 67 శాతం ఉంది.

**ప్రధాన ఆదాయ వనరు లేదు..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి హైదరాబాద్ ప్రధాన ఆదాయ వనరుగా ఉండేది. రాష్ట్ర విభజనతో హైదరాబాద్ ఆదాయం ఏపీ కోల్పోయింది. దీంతో తెలంగాణకు ఆదాయంలో 75 శాతం హైదరాబాద్ నుంచే వస్తోంది. ఇది తెలంగాణ వృద్ధికి, తలసరి ఆదాయం పెరుగుదలకు, ఏపీ వెనకబాటు తనానికి కారణమైంది.

**జీఎస్డీపీలో రాష్ట్ర సొంత ఆదాయం తక్కువ..**

దేశంలోని ముఖ్యమైన రాష్ట్రాలతో పోల్చుకుంటే జీఎస్డీపీలో రాష్ట్ర సొంత ఆదాయ వనరుల శాతం ఏపీలో తక్కువగా ఉంది. ఏపీలో 6.48 శాతం ఉంటే, తెలంగాణలో 9.51 శాతం, కేరళలో 8.49 శాతం, మహారాష్ట్రలో 7.93 శాతంగా ఉంది.

**విభజనతో నష్టం-పంపకాలు పెండింగ్..**

విభజనతో జాతీయ సంస్థలు, విద్య-వైద్య సంస్థలు, భారత ప్రభుత్వ సంస్థలు ఏపీకి లేకుండా పోయాయి. విభజన చట్టం షెడ్యూల్ 9 ప్రకారం 91 ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లకు సంబంధించి రూ.1.63 లక్షల కోట్లు, అలాగే షెడ్యూల్ 10 కింద ఉన్న 142 సంస్థలకు చెందిన రూ.39,191 ఆస్తుల పంపకం అంశం రెండు రాష్ట్రాల మధ్య విభజన జరిగి పదేళ్లవుతున్నా ఇంకా పెండింగ్‌లోనే ఉంది.

**తలసరి ఆదాయంలోనూ తలకిందులు..**

రాష్ట్రం విడిపోయే నాటికి 2014-15లో ఏపీ తలసరి ఆదాయం రూ. 93,903 ఉంటే, తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104గా ఉండేది. మొదటి ఐదేళ్ల మా పాలనలో ఏపీలో తలసరి ఆదాయం 13.21 శాతం పెరిగి 2019కి రూ.1,54,031కు చేరు కుంది. అదే కాలానికి తెలంగాణలో 13.37 శాతం పెరిగి రూ. 2,09,848 అయింది. 2019-24 మధ్య ఏపీలో తలసరి ఆదాయ వృద్ధి 9.18 శాతానికి పడిపోయింది. తెలంగాణలో మాత్రం 11.45 శాతం నమోదైంది. దీంతో 2023-24లో ఏపీ తలసరి ఆదాయం రూ. 2,37,951, తెలంగాణ తలసరి ఆదాయం రూ. 3,56,56 నమోదైంది. ఇలా రాష్ట్ర విభజన, గత ప్రభుత్వ విధ్వంసం కారణంగా తలసరి ఆదాయంలో తెలంగాణకు, ఏపీకి వ్యత్యాసం భారీగా పెరిగిపోయింది. దక్షిణ భారత రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయమే అత్యంత తక్కువ.

**2019-24లో గాడితప్పిన వ్యవస్థ..**

గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడం, ఆదాయ వృద్ధిపై దృష్టి పెట్టకపోవడం రాష్ట్రానికి భారీగా నష్టం కలిగించింది. రెవెన్యూ వ్యయంపై ఎలాంటి నియంత్రణ లేదు. 2024లో అధికారం చేపట్టేనాటికి మొత్తం రుణాలు రూ.9.74 లక్షల కోట్లకు ఉంది. దీనికి తోడు గత ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన బకాయిలు రూ.1.35 లక్షల కోట్లు ఉన్నాయి. మూలధన వ్యయం కూడా 2014-19లో 2.01 శాతం నుంచి 2019-24కి 1.38 శాతానికి తగ్గింది.

**ఈ 9 నెలల్లో గాడిలో పెట్టాం..**

2024లో అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం మిగిల్చిన రూ. 24,811 కోట్ల బకాయిలు చెల్లించాల్సి వచ్చింది. కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన బకాయిలు రూ. 13,085 కోట్లు తీర్చాం. మూలధన వ్యయానికి సంబంధించి రూ. 13,314 కోట్లు చెల్లించాం. స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు రూ. 3,339 కోట్లు ఖర్చు చేశాం. అమరావతి, పోలవరం, ఇండస్ట్రియల్ హబ్, పోర్టుల నిర్మాణం కోసం నిధులు భారీగా ఖర్చు పెడుతున్నాం.

**19 కొత్త పాలసీలు తీసుకువచ్చాం..**

రాష్ట్రాభివృద్ధి కోసం కొత్తగా 19 పాలసీలు ప్రవేశపెట్టాం. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎంఎస్ఎంఈ, మేరిటైమ్, క్లీన్ ఎనర్జీ, టూరిజం, ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీల ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నాం.

**స్వర్ణాంధ్ర సాకారానికి వృద్ధి రేటే ఆధారం..**

స్వర్ణాంధ్ర విజన్ -2047 సాకారం కావాలంటే వృద్ధి రేటు 15శాతం ఉంటేనే సాధ్యమవుతుంది. 15 శాతం తగ్గకుండా వృద్ధినమోదు చేయగలిగితే జీఎస్డీపీ రూ.347లక్షల కోట్లకు చేరుతుంది. తలసరి ఆదాయం రూ. 58,14,916కు పెరుగుతుంది. అదే 12.50 శాతం వృద్ధి నమోదైతే జీఎస్డీపీ రూ. 214 లక్షల కోట్లు, తలసరి ఆదాయం రూ. 35,85,473 అవుతుంది.

**గ్రామీణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు..**

రాష్ట్రాల్లో గ్రామీణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు కేటాయించేటప్పుడు 70 శాతం వెయిటేజీ జనాభాకు, 20 శాతం వెయిటేజీ వ్యవసాయం, అనుబంధ రంగాలకు 10శాతం వెయిటేజీ ప్రాంతానికి ఇవ్వాలని ప్రతిపాదన. గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు రూ.69,897 కోట్ల నిధులు అవసరం కాగా, రూ.7,381 కోట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మరో రూ.62,516 కోట్ల నిధులు కావాల్సి ఉంది.

**పట్టణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు..**

పట్టణ, స్థానిక సంస్థల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రహదారుల నిర్మాణం, అర్బన్ ట్రాన్స్‌పోర్ట్, వీధి లైట్లు, మురుగునీటి పారుదల వ్యవస్థల కోసం రూ. 19,871 కోట్ల గ్రాంట్లు అవసరం అవుతుంది. అలాగే 2026-2031 మధ్య కాలానికి ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు రూ.16,181కోట్లు కావాల్సి ఉంది.

**ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ..**

క్లీన్ ఎనర్జీకి రాష్ట్రంలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చిదిద్దాలని అనుకుంటున్నాం. 2030 నాటికి 160 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం. దీనికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు అవసరం ఉంది. 7.5 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందని సీఎం చంద్రబాబు 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్, సభ్యులకు వివరించారు.

## విద్యార్థినీ విద్యార్థులు బాల్యం నుండి పోటీ తత్వాన్ని బాధ్యతగా స్వీకరించాలి

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలి, రాష్ట్రవార్త: చైతన్య టెక్నో స్కూలులో చదువుతున్న మౌనిక, సాయి సాహితీలు, టాలెంట్ ఒలంపియాడ్ టెస్టుల ద్వారా ప్రతిభను నిరూపించు కున్న నేపథ్యంలో, బుధవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రత్యేకంగా అభి నందించారు. కార్యక్రమంలో విద్యార్థినులను ఉద్దే శించి ఆలపాటి మాట్లాడుతూ ప్రతిభను వెలుగులోకి తెచ్చే ప్రోత్సాహాన్ని అందించే విషయంలో చైతన్య టెక్నో స్కూల్ ఒకటనిఅన్నారు. ప్రతిభను నిరూపించుకో వడానికి విధిగా టాలెంట్ టెస్టుల్లో పాల్గొనాలని అన్నారు. ఆలోచించు, అవగాహన పెంచుకో, అమలుపరచు అనే విధానాన్ని విద్యార్థులు అలవర్చుకుంటే విద్యలో, విద్యార్థులు, ఉన్నత శిఖరాలను చేరుకుంటారని ఆకాంక్షించారు. ఈ




సందర్భంగా చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కేసన కోటేశ్వరరావు, రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులు ఈదర వెంకట పూర్ణచంద్, జొన్నాదుల మహేష్ మలవరపు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచతెలుగుసాహితీ సంబరాలకు డాక్టర్ ప్రజ్ఞాచారికి ఆహ్వానం

తెనాలి, రాష్ట్రవార్త: అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన సాహితీ సంస్కృతిక సేవా సంస్థ యైన శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో మే నెల 10 11వ తేదీలలో సాహిత్య సాంస్కృతిక కళా రంగాలకు చెందిన కవులు కళాకారులతో ఏలూరు పట్టణం శ్రీ మహాలక్ష్మి గోపాలస్వామి కళ్యాణ మండపంలో నిర్వహించ బడుతున్న ప్రపంచతెలుగు సాహిత్య సంబరాలకు తెనాలి మండలం కొలకలూరు గ్రామానికి చెందిన సాహితీరత్న డాక్టర్ నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారికి బుధవారం సంస్థ ప్రతినిధుల నుండి ఆహ్వానం అందింది. ప్రపంచ స్థాయి తెలుగు సాహితీ సభలకు ప్రజ్ఞా చారికి ఆహ్వానం అందడం ఇది ఏడోసారి కావటం విశేషం. ఈ సందర్భంగా డాక్టర్ ప్రజాచారి మాట్లాడుతూ అనేక సాహితీ సభలో కవి మ్మేళనాలలో వ్యక్తిగతంగా పఠించిన కవితలు



సమర్పించిన పరిశోధన పత్రాలు కవిత్వంలో ఉన్న సామాజిక ప్రయోజనకర అంశాల ప్రధాన్యతతే శ్రీ శ్రీ కళా వేదిక వారు నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు సాహితీ సంబరాలకు నాకు ఆహ్వానం పంపడానికి కారణమని ఏ రంగంలోనైనా వ్యక్తిగత ప్రతిభ ఉంటే ఆవ్యక్తిఆ రంగంలో పలువురుచే గుర్తించబడి ప్రశంసలు పొందే లా చేస్తుందని ఏలూరు పట్టణంలో జరిగే అంతర్జాతీయ తెలుగు సాహిత్య సంబరాలకు ఆహ్వానం రావడం చాలా ఆనందంగా ఉందని ప్రజ్ఞాచారి తెలిపారు. అంతర్జాతీయ తెలుగు సాహితీ సంబరాలకు ఆహ్వానం అందుకున్న డాక్టర్ ప్రజ్ఞాచారికి గ్రామ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## నవతరంపార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు కరీం జన్మదినం సందర్భంగా బియ్యం పంపిణీలో పాల్గొన్న రావు సుబ్రహ్మణ్యం



బాపట్ల జిల్లా, రాష్ట్రవార్త : నవతరం పార్టీ అధ్యక్షుడు షేక్ కరీం పుట్టినరోజు సందర్భంగా నిరుపేద మహిళలకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు.కార్యక్రమంనకు నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం ముఖ్య అతిధిగా హాజరై బియ్యం తదితర ఆహార పదార్ధాలు పంపిణీ చేశారు.బాపట్ల పట్టణం పెదనందిపాడు రోడ్డు బ్రిడ్జిప్రక్కన జరిగినకార్యక్రమం లో పెద్ద సంఖ్యలో నిరుపేదలకు పంపిణీ చేశారు.ప్రతి సంవత్సరం కరీం జన్మదిన వేడుకలు సందర్బంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.ఈ సందర్భంగా కరీంను రావు సుబ్రహ్మణ్యం శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.బాపట్లజిల్లాలో పార్టీ బలోపేతా నికి కరీం చేస్తున్న కృషిని గుర్తించి ప్రజలు కరీం ద్వారా అధికారులకు తమ సమస్యలు తెలుపుకోవడం పార్టీ అభివృద్ధికి నిదర్శనం అన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ప్రధానకార్యదర్శి పల్లం సరోజినీ,తెలుగుయువత నేతలు పల్లం జీవన్, నవతరం పార్టీ నేతలు కోటిపల్లి శ్రీనివాస్, కటకం బంగారు బాబు,గాలం సదాశివబ్రహ్మాం, తగరపు సువర్ణలత తదితరులు పాల్గొన్నారు.



# భారత ప్రధాని నరేంద్ర మోడి పర్యటన ఏర్పాట్ల పరిశీలన



గుంటూరు, ఈసాయంత్రం: తుళ్లూరు మండలం వెలగపూడి సచివాలయం సమీపం అమరావతి పరిధిలో వివిధ శంఖుస్థాపన కార్యక్రమాల్లో మే 2 వ తేదిన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడి పాల్గొంటున్న నేపథ్యంలో అక్కడ ఏర్పాట్లను బుధవారం సాయంత్రం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ శాఖ కమిషనర్ వీర పాండ్యన్ , జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, ఆయుష్ కమిషన్ దినేష్ కుమార్, సిఆర్డిఏ అదనపు కమిషనర్లు నవీన్, ప్రవీణ్ చంద్ పరిశీలించారు. హెలిప్యాడ్ ఏర్పాట్లు, సభా ప్రాంగణం వద్ద చేపట్టవలసిన ఏర్పాట్లు, వీవీఐపీలు ప్రయాణించే మార్గాలకు సంబంధించి ప్రాంతాలను పరిశీలించి చేపట్టవలసిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి సూచనలు జారీ చేశారు. ప్రధాని పర్యటనకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లను వేగవంతంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ కె.శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఎస్. ఈ శ్రీనివాస మూర్తి, సీఆర్డీఏ, రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు డా. ఆళ్ళ నాగేశ్వరరావుకు ఆహ్వానం



తెనాలి, రాష్ట్రవార్త: అంతర్జాతీయ జాతీయ ISNO గుర్తింపు పొందిన సాహిత్య వేదిక శ్రీశ్రీ కళావేదిక వారు ఏలూరు లో మే నెలలో 10,11 తేదీలలో అత్యంత ప్రతిష్టత్మాకంగా నిర్వహించనున్న ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలలో పాల్గొని, తమ సాహిత్య ప్రతిభను ప్రదర్శించి, తామిచ్చు శ్రీశ్రీ ప్రతిభా పురస్కారమును స్వీకరించి, సభను జయప్రదం చేయమని కోరుతూ, ఆ సంస్థ జాతీయ వ్యవస్థపక అధ్యక్షులు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కార గ్రహీత, కళారత్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్,శ్రీశ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ శ్రీమతి డా. కొల్లి రమావతి,జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి జి.ఈశ్వరి భూషణం,సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి డా. టి. పార్దసారథులు పంపిన ఆహ్వాన పత్రికను తెనాలికి చెందిన ప్రముఖ కవి, రచయిత, ఆర్టీసీ కండక్టర్, సాహితీ బంధువు డా. ఆళ్ళ నాగేశ్వరరావు( కమల శ్రీ) బుధవారం అందుకున్నారు. ప్రస్తుతం డా. ఆళ్ళ నాగేశ్వరరావు వృత్తిపరంగా apsrtc గుంటూరు... 2 డిపోలో కండక్టర్గా విధులు నిర్వర్తిస్తూ, ప్రవృత్తిగా నాలు గున్నర దశాబ్దములుగా సాహిత్య రంగంలో విశేష కృషి చేస్తూ, తెలుగు భాషా వికాసానికి తమ వంతు నిర్విరామ కృషి తో తమ సాహిత్య ప్రతిభను ప్రదర్శిస్తూ, పలు జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలను అందుకున్నారు. ఇంతటి ప్రతిష్టత్మాక ప్రపంచ తెలుగు సాహిత్య సంబరాలలో పాల్గొనే అద్భుత అవకాశం కల్పించిన సంస్థ సిఇఓ కళారత్న డా. కత్తిమండ ప్రతాప్కి, జాతీయ కన్వీనర్ శ్రీమతి డా. కొల్లి రమావతికి, జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి జి.ఈశ్వరి భూషణం, జాతీయ ప్రదాన కార్యదర్శి డా. టి. పార్ధసారధిలకు డాక్టర్ ఆళ్ళ నాగేశ్వరరావు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.

## కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడుకు ప్రతిష్టాత్మక అవార్డు

(మొదటిపేజీ తరువాయి)

అలోక్ మెడికేపుర అనిల్–నెక్ట్స్ బిగ్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ వ్యవస్థాపకుడు, ఎండీ
నటరాజన్ శంకర్– బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ ఎండీ, భాగస్వామి
మానసి సుబ్రమణ్యం– పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా చీఫ్ ఎడిటర్, వైస్ ప్రెసిడెంట్.

హర్షిత మెడికల్స్ వారి
శ్రీ సాయి మంగా మెడికల్స్
SRI SAI MANGAA MEDICALS
సెల్: 77999 27776, 7569328365
హోల్ సేల్
రిటైల్
మా వద్ద
షుగర్, బి.పి.థైరాయిడ్,
గ్యాస్, గుండె,
నరములు, క్యాన్సర్
మరియు
అన్ని రకముల మందులు
లభించును
ఆంజనేయపంతులు వీధి,
కాజా భాస్కరరావు రంగుల
కొట్టు ఎదురు, తెనాలి
రాష్ట్రవార్త న్యూస్ పేపర్
చదవండి ... చదివించండి ...

# నాటిమేటి రంగస్థల నటులకు సత్కారం




రాష్ట్రవార్త తెనాలి:తెలుగు నాటక రంగ స్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని నాటిమేటి రంగస్థల నటులను వైయస్సార్ నాటక కళాపరిషత్ కార్యవర్గం సముచిత రీతిన సత్కరించింది. స్థానిక రామలింగేశ్వరపేట తడికలబడి ఓపెన్ ఆడిటోరియంలో వైయస్సార్ నాటక కళాపరిషత్ ఐదవ రోజు కార్యక్రమంలో భాగంగా తొలుత కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. కూచిపూడి నృత్య గురువు సరిత శిష్య బృందం గుంటూరు కుమారి, ఆరిశెట్టి ఐశ్వర్య, ఎనమదల రీతిక, గ్రీష్మ శ్రీల, నృత్య ప్రదర్శనల అనంతరం, తెలుగు నాటక రంగస్థలదినోత్సవాన్ని పురస్కరించుకొని, పట్టణానికి చెందిన ప్రముఖ పౌరాణిక, సాంఘిక రంగస్థల నటులు బి తిరుమలయ్య, దేవిశెట్టి కృష్ణారావు, చెన్నం సుబ్బారావులను, రుచి గురువులను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెనాలి కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులు ఆరాధ్యుల కన్నా, అధ్యక్షులు అద్దేపల్లి లక్ష్మణ శాస్త్రి, కార్యదర్శి పిట్టి వెంకట కోటేశ్వరరావు తదితర సభ్యులు పాల్గొన్నారు. సత్కార గ్రహీతలు తెలుగు నాటక రంగ స్థల దినోత్సవ విశిష్టతను వివరించారు.

# దౌర్జన్యాలకు దత్తపుత్రుడు దేసు శ్రీను అని 2020లో ఆయన ఏంచేశాడో అందరికీ తెలుసు

### శ్రీను వ్యాఖ్యలు పట్ల నూతన సత్రం కమిటీ పాలకమండలి అధ్యక్షుడు పెండేల వెంకటరావు తీవ్ర స్థాయిలో ధ్వజం

రాష్ట్రవార్త తెనాలి: గత 20 సంవత్సరాలుగా పాలకమండలి సభ్యుడుగా ఉన్న దేశు శ్రీనివాసరావు నూతన పాలక మండలి పై చేసిన వ్యాఖ్యల పట్ల, నూతన పాలకమండలి అధ్యక్ష కార్యదర్శులు వారిదైన శైలిలో స్పందించారు. మంగళవారం రాత్రి, గత కమిటీ సభ్యులు ప్రెస్ మీట్ అనంతరం, నూతన పాలకమండలి కార్యవర్గం ఆలయప్రాంగణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో గత పాలుక కమిటి తీరుపై విమర్శలు గుప్పించారు. నూతన పాలక మండలి అధ్యక్షులు పెండేల వెంకట్రావు మాట్లాడుతూ దేశు శ్రీను వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రధాన కార్యదర్శి తాతా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత పాలకమండలి గడువు నవంబర్ నెలతోనే ముగిసిందని, సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తామంటూ మూడుసార్లు వాయిదా వేశారని ఆరోపించారు. 13వ తేదీ సమావేశం అంటూ వారు ప్రకటించిన క్రమంలో, అదే సమయంలో తాము కూడా ప్రకటించామని, వారు సమావేశం నిర్వహించని పక్షంలో మేము సమావేశం నిర్వహిస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ విధంగా సమావేశం నిర్వహించి మెజార్టీ సభ్యుల ఆమోదంతో పెండ్యాల వెంకట్రావును అధ్యక్షుడిగా ప్రకటించిన విషయం, ఆ తదుపరి 15న పాలకమండలిని ప్రకటించనున్నట్లు చెప్పిన విషయం మేరకు, సక్రమ పద్ధతిలో పాలకమండలిని ఏర్పాటు చేశామన్నారు. తగుదునమ్మా అంటూ తమపై విమర్శలు చేయడం సరైన విధానం కాదని, వారి ఉడత ఊపులకు భయపడేది లేదన్నారు. గత పాలకమండలిలో చేయరాని పనులు దేవాలయప్రాంగణంలో చేశారని ఆరోపించారు. నూనె రామకృష్ణ కొట్టు వివాదంలో, ఏమి న్యాయం చేస్తారో చెప్పాలన్నారు. వారికి సభ్యుల బలం లేకపోవడం వల్లనే, ఉద్దేశపూర్వకంగా గొడవలు పెట్టుకుని సమావేశం వాయిదా వేశారని, మెజార్టీ సభ్యులు తమకు ఆమోదం తెలిపిన క్రమంలోని నూతన పాలకమండలి ఏర్పాటయింది అన్నారు. ఉప్పల వరదరాజులు చేసే వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. వైశ్య విద్యానిధి ద్వారా బాలికలకు స్కాలర్షిప్లు ఇవ్వడం జరిగిందని, అలాంటి మంచి పనులు ఏం చేశారో చెప్పాలన్నారు. గత పాలకమండలి సభ్యులు దూకుడు తగ్గించుకుని ఆలయ అభివృద్ధికి సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు. అమ్మవారి సేవలో, ఆలయ గౌరవాన్ని పెంచే విధంగా నూతన పాలకమండలి పనిచేస్తుందని తాత శ్రీను అన్నారు. ఈ సమావేశంలో నూతల నూతన పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# విజయ రహస్యాలు



## వ్యక్తిత్వ వికాసం

(ఎపిసోడ్-29)

జీవితాన్ని ఎలా గడపాలి, ఎలాంటి వ్యక్తులతో స్నేహం చేయాలి, ఎవరిని విశ్వసించాలి, జీవితంలో విజయం సాధించడానికి ఏం చేయాలి? హేళన చేసిన వారి ముందే ఎలా ఎదగాలో వారిని ఎలా ఎదిరించాలో తెలుసుకోవడం అత్యంత ముఖ్యం.

మనకు మంచి జరగడం కంటే చెడు జరగాలని కోరుకునే వారు, సహాయం చేయడం కంటే తక్కువ చేసి మాట్లాడే వారు ఎప్పుడూ మన చుట్టూ ఉంటారు.

మన దృష్టి ఎప్పుడూ లక్ష్యంపైనే ఉండాలి. అభిరుచులను నియంత్రించుకోవడం ద్వారా, లక్ష్యాలపై దృష్టి పెట్టడం ద్వారా, జీవితంలో విజయం సాధించవచ్చు.

ప్రత్యర్థుల ముందు గర్వంగా నిలబడవచ్చు. క్రమశిక్షణ లేనప్పుడు విజయం సాధించలేము. క్రమశిక్షణను అలవర్చుకోవడం ముఖ్యం. కొన్నిసార్లు క్రమశిక్షణ మనల్ని గెలిపించేలా చేస్తుంది. బంధువుల ముందు జీవితంలో ఏదైనా సాధించాలనుకుంటే, క్రమశిక్షణతో లక్ష్యంపై దృష్టి పెట్టడం చాలా అవసరం.

జ్ఞానాన్ని సంపద పెంచుకోవాలి. దీని ద్వారా మనం విజయం సాధించగలం. జ్ఞానం, అనుభవం లేని వ్యక్తి జీవితంలో విజయం సాధించడం అసాధ్యం.

మన నమ్మకాన్ని ఒకసారి మోసం చేసిన వారిని ఎప్పుడూ నమ్మకూడదు. తదుపరి పనుల గురించి వారికి ఎప్పుడూ చెప్పకూడదు. అలాంటి వ్యక్తులు విజయాలకు ఆటంకం కలిగించే అవకాశం ఉంది.

ధనవంతులు కావడానికి మొట్ట మొదటగా ఆదాయం, ఖర్చుల గురించి సరైన అవగాహన కలిగి ఉండాలి. తెలివిగా ఖర్చు చేయాలి. డబ్బును సరైన స్థలంలో పెట్టుబడి పెట్టాలి.

సమయానికి ప్రాధాన్యత ఇవ్వాలి. సరైన సమయ నిర్వహణ విజయానికి గొప్ప సహకారం అందిస్తుంది. విలువైన సమయాన్ని వృధా చేయకుండా, అందుబాటులో ఉన్న అవకాశాలను, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా జీవితంలో విజయం సాధించవచ్చు. విమర్శకుల మాటలకు లొంగకుండా, పట్టించుకోకుండా దృఢంగా నిలబడి కోరుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం ద్వారా, విమర్శించిన వారి ముందు ఉన్నతంగా నిలబడగలరు.

అమ్మానాన్నలు తమను పట్టించుకుంటున్నారన్న భావనే పిల్లలకు అమితమైన ఆనందాన్నిస్తుంది. అందుకే తల్లిదండ్రుల దృష్టిని ఆకర్షించడానికి వారు రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు.

వారి భాషను అర్థం చేసుకొని వారితో మాట కలపాలి.

జీవితంలో ఎలాంటి పురోగతి కనిపించక, సమస్యల వలయం నుంచి బయటపడే మార్గం తెలియక ఆందోళన చెందుతున్నప్పుడు, జీవితాన్ని వెనక్కి తిరిగి చూసుకొని, గతంలో ఎన్నో అడ్డంకులను అధిగమించి ఇంత దూరం వచ్చారన్న విషయం అవగత మవుతుంది. అంటే జీవిత ప్రస్థానంలో సగం విజయం సాధించినట్లే.

అదే ధైర్యంతో ముందుకెళ్ల వలసివుంది. తప్పక లక్ష్యాన్ని చేరుకుంటారు. ఏ విషయం గురించైనా 'తర్వాత ఆలోచిద్దాం' అనే ధోరణి తీరని నష్టం చేస్తుంది. ఎందుకంటే తర్వాత దాని గురించి మీరు మర్చిపోవచ్చు లేదా దానిపై ఆసక్తి కోల్పోవచ్చు. ఆ అవకాశాన్ని ఇంకెవరైనా చేజిక్కించుకోవచ్చు.

వాయిదా మనస్తత్వాన్ని వీడవాల్సివుంది. చెప్పాలనుకున్నది స్పష్టంగా చెప్పి దాన్ని ఆచరించాలి. క్లిష్ట సమయాల్లోనూ ముందుండి నడిపించాలి. తప్పులకు బాధ్యత వహించాలి. బృందానికి భరోసా కల్పించాలి. ఇలాంటి చర్యల ద్వారానే బృంద సభ్యులకు సారథిపై విశ్వాసం పెరుగుతుంది.

శక్తివంతంగా ఉన్న వ్యక్తులు జీవితంలో ఎలాంటి పరిస్థితులను అయినా ఎదుర్కోగలుగుతారు. ప్రతి ఒక్కరు శక్తివంతంగా ఉండాలని, తమ జీవితాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకోవాలని, ఇతరుల మీద ఆధారపడటం, సొంతంగా ఏ పని చేయలేకపోవడం, ప్రతి దానికి సందేహించడం వంటి సమస్యలను అధిగమించాలని అనుకుంటూ ఉంటారు.

వీటిని అధిగమించడం అంత సులువు కాదు. కొన్ని పనులను మానేయం ద్వారా జీవితంలో శక్తివంతంగా మారినప్పుడు, జీవితం మరొక స్థాయికి వెళుతుంది.

ఇందుకోసం ఏ పనులు మానేయాలో ఆలోచన అందరికి ఉంటుంది. ఆలోచనలకు ఒక పరిధి ఉంటుంది.

ఆలోచించాల్సిన విషయాల గురించి ఆలోచిస్తే పర్వాలేదు. చిన్న చిన్న విషయాలను కూడా కొందరు అతిగా ఆలోచిస్తారు. ఈ కారణం వల్ల చాలా వరకు ఆందోళన పెరుగుతుంది. చిన్న విషయా లకు ఆలోచించడం, అతిగా ఆలోచిం చడం మానేయాలి.

ప్రతి వ్యక్తి జీవితంలో ఎవరో ఒకరు ప్రధాన పాత్ర పోషిస్తారు. ఇతరుల మీద ఎక్కువ ఆశ పెట్టుకోవడం అంత మంచిది కాదు. ఇతరుల మీద ఆశ, నమ్మకం పెట్టుకుని ఉంటారో, వారికి నిరాశ ఎదురవుతుంది. అందుకే ఎవరి మీద ఆశ పెట్టుకో కూడదు.

మాట్లాడటం ఒక కళ. అందరితో ఒకే విధంగా మాట్లాడటం సరైనది కాదు. పరిస్థితి బట్టి, విషయాన్ని బట్టి మాట్లాడే విధానం వేరుగా ఉండాలి. ఎవరి దగ్గర ఏ విషయాన్ని మాట్లాడాలి, మాట్లాడకూడదు అనేది తెలుసుకోవాలి.

ఎవరితో అంటే వారితో అర్థం లేకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం మానుకోవాలి. మాటలను చాలా పొదుపుగా వాడాలి. అప్పుడే హుందాగా ఉంటారు.

కొందరికి సరదాగా ఉండటం అలవాటుగా ఉంటుంది. అందరితో సరదాగా ఉండటం కుదరదు. కొందరు సరదాతనాన్ని ఇష్టపడరు.

భావాలను స్పష్టంగా, ఆత్మవిశ్వాసంతో చెప్పగలిగేవారికి అనుకూలత ఉంటుంది. ఇతరులతో పోలిస్తే వారికి ఎక్కువ అవకాశాలు తలుపు తడతాయి. వారికి ఆత్మస్థైర్యం ఎక్కువని, బృందాన్ని నడిపించగల నాయకత్వ లక్షణాలు వారిలో ఉన్నాయని ఎదుటివారికి అనిపించడమే అందుకు కారణం.

నేర్చుకోవడం, సదరు విషయాలను ఆచరణలో పెట్టడం, ఆ క్రమంలో చేసే పొరపాట్లు, ఎదురయ్యే సవాళ్ల నుంచి మళ్లీ నేర్చుకోవడం, ఈసారి మరింత సమర్థంగా ఆచరించడం. ఎదుగుదలను కాంక్షించేవారు ఈప్రక్రియను అనుసరిస్తారు. అభ్యాసన పైనే దృష్టిపెడుతూ ఆచరణను విస్మరిస్తే, అలాంటి జ్ఞానం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు.

నాణేనికి బొమ్మా బొరుసూ ఉన్నట్లే మన జీవితంలోనూ ఆశించడం, అంగీకరించడం అనే రెండు పార్శ్వాలూ ఉండాలి. ప్రతి విషయంలోనూ మనకు మంచి జరగాలని, ప్రతి లక్ష్య సాధనలోనూ విజయం సాధించాలని ఆశిస్తుంటాం. అయితే ప్రతిసారీ మన ఆశలు నెరవేరకపోవచ్చు. అలాంటప్పుడు ప్రతికూల ఫలితాలను కూడా అంగీక రించే మనస్తత్వం ఉంటేనే ఆనందంగా ఉండగలం. లేకపోతే కుంగుబాటుకు గురవుతాం.

ఇతరులకు ప్రాధాన్యత ఇస్తూ ఇతరుల కోసం సమయాన్ని వృధా చేసుకునే వారిని చూసి ఉంటారు. ఎప్పుడూ ఇదే అలవాటు మంచిది కాదు. తమను తాము పట్టించుకుంటూ, తమకు తాము ప్రాధాన్యత ఇచ్చుకుంటూ ఉంటే అప్పుడు ఇతరులు కూడా గౌరవిస్తారు, మన ప్రాధాన్యతను ఇతరులు గుర్తిస్తారు. ఎప్పుడూ నిర్లక్ష్యంగా ఉండకూడదు. మన గురించి మనం ఎంచుకున్న వృత్తి ఎంపిక చేసుకున్నాక ఇతరుల గురించి ఆలోచించాలి. వ్యక్తిత్వ వికాసం లోని అంశాలు క్లిష్టమైనవి. అయినప్పటికీ విజయం సాధించాలంటే అనుసరించడం అలవాటుగా మలచుకోవాలి. అప్పుడే జీవితంలో విజయం సాధించడానికి అవకాశాలు మెరుగు పడతాయనడంలో సందేహం లేదు.

**నూతలపాటి నాగేశ్వరరావు**
**9490742134**

# ఆధ్యాత్మికం

## శ్రీవారి ప్రసాదంగా లడ్డూకు వందల ఏళ్ల చరిత్ర.. ఎప్పటి నుంచి పంపిణీ చేస్తున్నారో తెలుసా?





రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం తిరుమల లడ్డూ గురించి తీవ్ర చర్చ నడుస్తోంది. తిరుమల లడ్డూ తయారీలో గతంలో జంతువుల కొవ్వు వాడారంటూ సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ఆరోపణలతో ప్రస్తుతం దేశవ్యాప్తంగా తిరుమల లడ్డూ హాట్ టాపిక్‌గా మారింది. ఆరోపణల నేపథ్యంలో తిరుమల శ్రీవారి భక్తులు ఆందోళన చెందుతున్నారు. ఎంతో పవిత్రంగా భావించే తిరుమల లడ్డూ తయారీపై వాస్తవాలు వెల్లడించాలని కోరుతున్నారు. ఈ క్రమంలోనే తిరుమల లడ్డూ తయారీ ఎప్పుడు ప్రారంభమైంది.. ఎప్పటి నుంచి పంపిణీ చేస్తున్నారనేదీ ఓ సారి పరిశీలిద్దాం.

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు కొలువైన తిరుమలను నిత్యం వేలాది మంది భక్తులు దర్శించుకుంటూ ఉంటారు. శ్రీవారి ముగ్ధ మనోహర రూపాన్ని చూసి తరిస్తూ ఉంటారు. దర్శనం అనంతరం శ్రీవారి ప్రసాదాన్ని స్వీకరించి.. ఆ దేవదేవుణ్ని మరోసారి దర్శించుకున్నంత అనుభూతికి లోనవుతూ ఉంటారు. తిరుమల శ్రీవారి లడ్డూకు భక్తులు అంత ప్రాధాన్యం ఇస్తారు. ఇంట్లో శ్రీవారి లడ్డూ ఉంటే ఎంతో పుణ్యమని భక్తులు విశ్వసిస్తూ ఉంటారు. తిరుమల లడ్డూకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనసులో అంతటి ప్రత్యేక స్థానం ఉంది. అంతటి పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డూపై గత కొన్ని రోజులుగా వివిధ అంశాలు తెరపైకి వస్తున్నాయి.

తిరుపతి లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు వాడారంటూ సాక్షాత్తూ సీఎం చంద్రబాబు నాయుడు ఆరోపణలు చేయడం దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ క్రమంలోనే తిరుమలలో లడ్డూను ఎప్పటి నుంచి తయారు చేస్తున్నారు.. శ్రీవారి భక్తులకు ఎప్పటి నుంచి ప్రసాదంగా అందిస్తున్నారనే విషయాలను ఓసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

**తిరుపతి లడ్డూకు 300 ఏళ్ల చరిత్ర**

తిరుమల శ్రీవారి ప్రసాదంగా లడ్డూ పంపిణీ సుమారుగా 300 ఏళ్ల కిందటే ప్రారంభమైంది. 1715 ఆగస్టు 2న తొలిసారిగా లడ్డూను తిరుమల ప్రసాదంగా భక్తులకు అందించారని తెలుస్తోంది. 2010 వరకూ రోజుకు లక్ష వరకూ లడ్డూలను తయారు చేసేవారు. ఆ తర్వాత భక్తుల రద్దీ పెరిగింది. పెరిగిన రద్దీకి అనుగుణంగా ప్రస్తుతం రోజుకు 3.20 లక్షల లడ్డూలు తయారుచేస్తున్నారు. ఇక తిరుమల శ్రీవారి లడ్డూకు 2014లో జీఐ గుర్తింపు కూడా లభించడం విశేషం. తిరుమల శ్రీవారి లడ్డూకు పేటెంట్, ట్రేడ్ మార్క్ కూడా ఉంది.

**లడ్డూ కంటే ముందు తిరుమలలో బూందీ ప్రసాదం**

లడ్డూ కంటే ముందు శ్రీవారి ప్రసాదంగా బూందీని అందించేవారని తెలుస్తోంది. క్రీ.శ 1803లో బూందీగా ప్రారంభమైన తిరుమల ప్రసాదం.. కాలక్రమంలో 1940 నాటికి లడ్డూగా మారినట్లు మరికొంత మంది పండితులు చెప్తున్నారు. దీంతో 1940ని ప్రామాణికంగా తీసుకుంటే లడ్డూ వయసు వందేళ్లలోపే అవుతుంది. ఇక పల్లవుల కాలం నుంచే ప్రసాదాలు పంపిణీ చేసినట్లు చారిత్రక ఆధారాలు చెప్తున్నాయి. అయితే విజయనగర సామ్రాజ్యంలోని రెండో దేవరాయలు కాలం నుంచి ప్రసాదాల సంఖ్య పెంచినట్లు చరిత్రకారులు చెప్తున్నారు.

**గూగుల్ ట్రెండ్స్‌లో తిరుపతి లడ్డూ**

తిరుపతి లడ్డూ తయారీ కోసం ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వులు కల్తీ అయ్యాయనే వార్తల నేపథ్యంలో ఈ అంశానికి సంబంధించిన వార్తల కోసం ఎక్కువ మంది సెర్చ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుపతి లడ్డూ గూగుల్ ట్రెండ్స్‌లో నిలిచింది.

తిరుపతి లడ్డూ నాణ్యత, నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ కాఫ్ ల్యాబ్ టెస్ట్ రిపోర్టుకు సంబంధించిన వార్తల కోసం ఎక్కువ మంది సెర్చ్ చేస్తున్నారు. కర్ణాటక, పుదుచ్చేరి, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో తిరుపతి లడ్డూ వార్తల కోసం ఎక్కువగా సెర్చ్ చేస్తున్నారు.

# ఘనంగా అఖండ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జీవీఎల్ మోహన్ గౌడ్ జన్మదిన వేడుకలు

## ఫౌండేషన్ సేవలు విస్తృతం చేస్తామన్న అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్



తెనాలి, రాష్ట్రవార్త: మంచి మనసు సేవ భావం కలిగిన మనసున్న బిజెపి సీనియర్ నాయకులు అఖండ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జీవిఎల్ మోహన్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్.. కార్యాలయంలో బుధవారం ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జివిఎల్ మోహన్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ముందుగా ఫౌండేషన్ కుటుంబ సభ్యుల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ మాట్లాడుతూబీ మాకు ఎంతో ఆత్మీయులు ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు మోహన్ గౌడ్ బాపట్ల ప్రాంత ప్రజలకు ఎంతో సుపరిచితులు అటు పార్టీకి ఇటు పౌండేషన్‌కి అనేక సేవలను అందిస్తున్నారని వారి జన్మదినం సందర్భంగా ఫౌండేషన్ సభ్యుల మధ్య జరుప కోవడం చాలా ఆనందంగా ఉందని వారి సేవలను కొనియాడారు. ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జివిఎల్ మోహన్ గౌడ్ మాట్లాడుతూబీ బాపట్ల నియోజకవర్గం లో అఖండ ఫౌండేషన్ సేవలను ప్రజలకు మరింత చేరువ కావాలని ఆ దేవదేవుని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు అఖండ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జివిఎల్ మోహన్ గౌడ్ అన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, మిత్రులతో కలిసి విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో వేడుకలను జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అఖండ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, వీటిని విస్తృతం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్‌సభ్యులు పులిగడ్డ శ్యాంప్రసాద్, గొర్ల ఆంజనేయులు, చేజర్ల సతీష్, ఆరుమళ్ళ సుధాకర్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



# దౌర్జన్యానికి పరాకాష్టగా వాసవి అమ్మవారి సత్రం కమిటీ పాలకమండలి

## గత పాలకమండలి సభ్యులు ఆరోపణ

తెనాలి, రాష్ట్రవార్త: శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సత్రం కమిటీ నూతన పాలక మండలిని, అధ్యక్షుడు పెండ్యాల వెంకటరావు మంగళవారం ఉదయం పోలీస్ పహారా నడుమ ప్రకటించగా, ఆ పాలకమండలి ఎన్నికైన తీరు సరికాదని గత 20 సంవత్సరాలుగా పాలకమండలి సభ్యులుగా ఉన్నవారు ఆరోపించారు. మంగళవారం రాత్రి ఆలయం సత్రం కార్యాలయ భవన ప్రాంగణంలో, ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దేశ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించిన నూతన పాలకమండలి తంతు వారి దౌర్జన్యానికి పరాకాష్టగా ఉందన్నారు. వారు సభ్యులని చెబుతున్న వారిలో 70 శాతం మంది తెలియని వ్యక్తులు ఉన్నారని ఆరోపించారు. జై వాసవి అనడంలో తప్పు లేదని ఓ రాజకీయ ప్రముఖుడికి జై కొట్టడం ఏమిటని ప్రశ్నించారు.

మెజార్టీ సభ్యులు దీని అంగీకరించడం లేదన్నారు. ఉప్పల వరదరాజులు మాట్లాడుతూ ఈనెల 13న సర్వసభ్య సమావేశం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తే, సమావేశం జరిగితే వారికి మెజార్టీ రాదని, రసాభాస చేశారని ఆరోపించారు. తమ నాయకుడు వైద్య సేవల నిమిత్తం విదేశాల్లో ఉన్నారని, వారు రాగానే త్వరలోనే సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తామని, మెజార్టీ సభ్యుల నిర్ణయం మేరకే విధానం ఉంటుందని అన్నారు. తాత్కాలిక కమిటీ ఉండగా ధిక్కరించి నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. ఎవరి మాటలో విని, సత్రం కమిటీ విషయంలో సభ్యులు తమ నిర్ణయాలు ప్రకటించరని అన్నారు. అధికార బలం ఉంది కదా అని ఏకపక్షం చేస్తారా అని ప్రశ్నించారు. తాళాలు పగలగొట్టే సంస్కృతి ఎవరిదో గతం గుర్తుతెచ్చుకుంటే తెలుస్తుంది అన్నారు. ఎన్నిక జరిగితే గెలవలేమని 13న జరగాల్సిన సమావేశాన్ని రసాభాసు చేశారని ఆరోపించారు. వాళ్లు రాసుకున్న కమిటీలు ఎంతమంది జనరల్ బాడీ సభ్యులుగా ఉన్నారో చెప్పాలన్నారు. ఈ సమావేశంలో సుగ్గల మల్లికార్జునరావు, అచ్యుతరావు ఏ నరసింహారావు గ్రంధి విశ్వేశ్వరరావు నూకల భాస్కరరావు, మద్దాలి శేషాచలం తదితరులు పాల్గొన్నారు.

# సెక్స్ ఎడ్యూకేషన్

## తొలి కలయికకు వాటిపై అవగాహన ఉండాల్సిందే! - సెక్స్‌లైఫ్



సృష్టి ముందుకు సాగాలి అంటే రతి మనుషుల మధ్య తప్పని సరిగా జరగాల్సిందే. దీనిని చాలా మంది తప్పుగా చూడడం వల్ల చిన్ననాటి నుంచి మనలో కూడా అలాంటి ఆలోచనలే పురుడు పోసుకున్నాయి. అనుభవిస్తే కానీ దాని మాధుర్యం తెలియని స్థాయికి చాలా మంది చేరుకున్నారు. అయితే మొదటి సారి భాగస్వామితో కలవాలి అంటే ఎంతో మందికి ఓ విధమైన భావన ఉంటుంది. అందుకే శృంగారంపై మనకు సరైన అవగాహన ఉండాలని అంటున్నారు నిపుణులు.

సెక్స్ విజ్ఞానం మనిషికి చాలా అవసరం. ఓ మంచి దాంపత్య జీవితాన్ని ఎంజాయ్ చేయాలంటే దీని గురించి కచ్చితంగా తెలుసుకోవాలి. ఇందుకు ప్రధాన కారణం మనలో ఉన్న అనుమానాలు, అపోహలు. ఇటు మగవారిలో, అటు మహిళల్లో చాలా డౌట్స్ వారిని తొలిచి వేస్తుంటాయి.అంగం చిన్నగా ఉంటే సెక్స్ సరిగా చేయలేను అని భావిస్తుంటారు మగవారు. ఎంజాయ్ చేయలేకపోవడానికి నరాల్లో బలహీనత కారణం అని అనుకుంటారు. అలాగే మహిళలు కూడా యోని మార్గం చిన్నగా ఉంటే సరిగా రతి క్రీడలో ఎంజాయ్? చేయలేమని భావిస్తుంటారు. అందుకే అంగ ప్రవేశం జరగ్గానే చెప్పలేని బాధ కలుగుతుందని అనుకుంటారు. ఇలాంటి అపోహలు చాలా ఉన్నాయి. అందుకే మహిళలు, పురుషుల్లో లైంగిక విజ్ఞానం తప్పని సరి అంటున్నారు నిపుణులు. సెక్స్ పరంగా మంచి విజ్ఞానం ఉంటే వారి జీవితం చాలా మంచిగా ఉంటుందని చెప్తున్నారు. ఇందులో మన బాడీలోని అవయవాల పని తీరు గురించి అవగాహన ఉండాలి. దీనితో పాటు సెక్స్ సైకాలజీ గురించి కూడా తెలుసుకుని ఉండాలని అంటున్నారు. దాంపత్య జీవితం సుఖంగా ఉండాలంటే మరిన్ని విషయాలు తెలుసుకునేందుకు ఈ వీడియో చూడండి.

# గీతాంజలి కుటుంబానికి ఆర్థికసాయం



తెనాలి రాష్ట్రవార్త:సంవత్సరం క్రితం టిడిపి ట్రోలింగ్‌కి మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్న గొల్తి గీతాంజలి కుటుంబానికి వైసీపీ సోషల్ మీడియా 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ శాసనసభ్యులు అన్నా బత్తుని శివకుమార్ చేతుల మీదుగా గురు వారం ఉదయం వైసీపీ క్యాంపు కార్యాల యంలో అందజేశారు.

ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు అన్నా బత్తుని శివకుమార్ మాట్లాడుతూ తెనాలి నియోజవర్గ చరిత్రలో ఎవరు ఇవ్వని విధంగా తాను 27వేల మంది పేదలకు నివేసిన స్థలాలు ఇచ్చానని శివ కుమార్ చెప్పారు. అనాడు రాష్ట్ర ప్రభుత్వం సర్వసంపూర్ణ హక్కుతో ఇచ్చిన నివేశన స్థలాన్ని తీసుకున్న గీతాంజలి ఎంతో సంతోషంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తమ చేతుల మీదుగా తీసుకున్నానన్న ఆనందంతో తనకు కృతజ్ఞతలు తెలియజేస్తు సంతోషంగా మాట్లాడిన విషయాన్ని తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా తప్పుగా ట్రోలింగ్ చేయడం వల్ల మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన మర్చిపోలేని బాధని చెప్పారు. ఆ సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెను వెంటనే 20 లక్షల రూపాయలను ఆ కుటుంబానికి ఇచ్చి ఆదుకున్నారని, అలాగే దాతలు కూడా ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవడం జరిగిందని చెప్పారు. ఆ కుటుంబం గురించి ఆలోచించిన వైసీపీ సోషల్ మీడియా కూడా నేడు 50 వేల రూపా యల ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఒక కుటుంబానికి నష్టం జరిగితే వైఎస్ఆర్ పార్టీ నుంచి సోషల్ మీడియా వరకు ఆ కుటుంబానికి అండదండలుగా ఉంటుంద నేది ఇదే ఉదాహరణ అని ఆయన చెప్పారు. ఆ కుటుంబానికి తాము అండగా నిలబడతా మని, తాము అధికారంలోకి రాగానే ఆ కుటుం బానికి ఉద్యోగ భద్రత కూడా కల్పిస్తామని మాజీ ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. అయితే ఆ రోజు టిడిపి సోషల్ మీడియా చేసిన ట్రోలింగ్ ని ప్రభుత్వం పరిశీలించి గీతాంజలి మృతికి కారుకులైన వారిని శిక్షించాలని మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ సోషల్ మీడియా వింగ్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ దొడ్డా అంజిరెడ్డి, జిల్లా వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షులు కోరిటపాటి ప్రేమ్ కుమార్, రాష్ట్ర వైసీపీ సోషల్ మీడియా నాయకులు గాదె యశ్వంత్ రెడ్డి, సోషల్ మీడియా స్టేట్ సెక్రటరీ మేక వెంకట్రామిరెడ్డి, అలాగే తెనాలి పట్టణ విశ్వబ్రాహ్మణ ప్రముఖులు, వైసిపి నాయకులు, తెనాలి వైసిపి సోషల్ మీడియా పాల్గొంది

# పోషకార లోపం పిల్లలకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించిన సిడిపిఓ

తెనాలి రాష్ట్రవార్త:ఈ నెల 8వ తేదీ నుండి 22 వరకు 7వ పౌష్టికాహార పక్షోత్సవములో భాగంగాగురువారం సిడిపి ఓ. డాక్టర్ ఎం. సునీత తేలప్రోలు గ్రామంలో ఉన్న నాలుగు అంగన్వాడి కేంద్రములను సందర్శించి, పోషకాహార లోపంతో ఉన్న పిల్లల కు ఎత్తు, బరువులు తీసి వారి తల్లిదండ్రులతో పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చేటువంటి ఆహారం తో పాటు అదనంగా ఇంటి వద్ద తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్నటువంటి పోషకాహారము ఇవ్వవలసిన ప్రాముఖ్యత గురించి వివరించారు. అదేవిధంగా పోషకాహార లోపంతో వున్న పిల్లలు సాధారణ స్థాయికి




వచ్చేవరకు అంగన్వాడీ కార్యకర్త గృహ సందర్శన ద్వారా పిల్లలను ఫాలోఅప్ చేస్తూ పర్యవేక్షించ వలసిన బాధ్యత గురించి వివరిం చారు. అవసరమైన నచో వైద్య పరీక్షల కొరకు ఆరోగ్య కేంద్రమునకు పంప వలసిన ఆవశ్యకత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ వై.యానాదమ్మ, అంగ న్వాడి కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


Ch M. Prabhakar Cell : 8885777733
Ch. Saran Mahesh Cell : 8919057969
VYBHAV SILVER PALACE
వెండి వస్తువులు హోల్‌సేల్ మరియు రిటైల్‌గా అమ్మబడును.
Bose Road, Gandhi Chowk, TENALI - 522 201.
Shop : 08644 - 234722, 8885777722

STC
షణ్ముఖ సాయి రైస్ జోన్
బుర్రిపాలెం రోడ్, జెండాచెట్టు ఎదురు, తెనాలి.
25 కేజిల రైస్ బ్యాగ్ కొనుగోలుపై 1 గిఫ్ట్ హ్యాంపర్ ఉచితం
Cell : 9491885566, 9490295566, 9848157182, 08644 - 232288

మంచి సలహాకి మంచి భవిష్యత్
ఓం యర్రంరాజు రాజ్యలక్ష్మి ఓం
వాస్తు, సంఖ్యాశాస్త్రము, పేర్లలలో మార్పు చేయుటలో ఉద్దండులు
భూశల్య దోషాలకు, సంపూర్ణ ఆరోగ్యము కొరకు తగు సూచనలు ఇవ్వబడును.
గౌతమ్ గ్రాండ్ హోటల్ ప్రక్కన, డి.నెం. 8-19-106, రైల్వేస్టేషన్ రోడ్, తెనాలి-2. Cell : 9652524695

బి.వి. గురునాథం S/o సంగయ్య
Cell : 9247184328
షడ్రుచుల సమ్మేళన విందుకు
వాసవి మీల్స్ మేనేజ్‌మెంట్
18-2-5, టెలిఫోన్ ఎక్చేంజ్‌రోడ్, అలంకార్ బార్ ఎదురు సందు, తెనాలి.

డి. నాగరాజు
Cell : 9642021127
PN YouTube POWER NEWS
ప్రజలచేతిలో ఆయుధం
ఎ.వి.ఆర్. మున్సిపల్ కాంప్లెక్స్, మార్కెట్ సెంటర్, తెనాలి.

ప్రొ॥ రావి రామమోహన్
రుచికి శుచికి మారుపేరు
Cell : 9866100490 9949999985
హోటల్ జాహ్నవి
టీ, కాఫీ, టిఫిన్
శాఖాహార, ఫలహార శాల
పెమ్మసాని థియేటర్ ప్రక్కన, బోస్‌రోడ్, తెనాలి.



## విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులతో విద్యలో ప్రభుత్వ కళాశాలల విజయ దుందుబి

### టీడీపీ సీనియర్ నేత, పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

గుంటూరు, రాష్ట్రవార్త: గుంటూరు జిల్లా జూనియర్ కళాశాలల్లో పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో అత్యంత ప్రతిభ చూపి ఆదర్శంగా నిలిచారని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర అన్నారు. సీనియర్ ఇంటర్ విద్యార్థులు ఎంపీసీ 96%,బై పి సి 92%, సి ఈ సి 76% జూనియర్ ఇంటర్ ఎంపీసీ 94%, బై పి సి 95%, సిఈసి 79% మార్పులు సాధించి ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభను చూపిన విద్యార్థులకు శుభాకాంక్షలు. విద్యా వ్యవస్థల్లో అనేక సంస్కరణలు చేపట్టి ప్రభుత్వ విద్యాలయాలను విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలుపుతున్న యువనేత విద్యఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయమన్నారు.

## అగ్ని ప్రమాదాలపై పబ్లిక్ స్కూల్ పిల్లలకు అవగాహన కల్పించిన అగ్నిమాపక అధికారి వై వెంకటేశ్వరావు



బాపట్ల, రాష్ట్రవార్త: అగ్నిమాపక వారోత్సవాలు- 2025 లో బాగంగా నాలుగోవ రోజు గురువారం బాపట్ల పబ్లిక్ స్కూల్ నందు అగ్నిమాపక కేంద్రం వారు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్కూల్ పిల్లలకు అధ్యాపక సిబ్బందికి అగ్ని ప్రమాదాల గురించి నివారణ పద్ధతుల గురించి అవగాహన కల్పించారు.

## ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని ప్రశంసించిన హార్వెస్ట్ ఇండియా అధినేత సురేష్‌కుమార్



తెనాలి రాష్ట్రవార్త: కెఎస్ కె విద్యాసంస్థల సీఈవో హార్వెస్ట్ ఇండియా అధినేత డాక్టర్ కత్తెర సురేష్ కుమార్, డాక్టర్ డేవిడ్ యశ్వంత్ గురువారం చేబ్రోలు మండలం వేజెండ్ల గ్రామ పరిధిలోని క్వారీ వద్ద ఉన్న హార్వెస్ట్ ఇండియా జూనియర్ కళాశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా స్పార్క్ ఇంగ్లీష్ మీడియం లో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 470 మార్కులకు గాను 463 మార్కులు సాధించి చేబ్రోలు మండలంలో ప్రథమ ర్యాంకును సాధించిన జి. యశస్విని, డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ డాక్టర్ డేవిడ్ యశ్వంత్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్వర్ణలతజర్మియా, మనోజ్ పాల్గొన్నారు.

# పోలీసు బందోబస్తు నడుమ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం సత్రం కమిటీ ఎన్నిక





తెనాలి రాష్ట్రవార్త: స్థానిక బోస్ రోడ్ లో గల పుణ్యక్షేత్రమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం యొక్క సత్రం కమిటీ పాలకవర్గం పోలీసుల బందోబస్తు మధ్య కొలువుదీరింది. పెండేల వెంకటరావు అధ్యక్షునిగా తాత శ్రీనివాసరావు సెక్రటరీగా కమిటీనీ ఎన్నుకున్నారు. గత మూడు రోజులుగా తెనాలి పట్టణంలో చర్చ నియాంశమైన బోస్ రోడ్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం సత్రం కమిటీ ఎన్నికలు మంగళవారం సజావుగా ప్రశాంతంగా జరిగాయి. జిల్లా ఎడిషనల్ ఎస్పి రమణమూర్తి పర్యవేక్షణలో డిఎస్పి బి.జనార్ధన్‌రావు నిర్వహించిన పటిష్టమైన బందోబస్తు మధ్య సత్రం కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ ఎన్నిక నేపథ్యంలో దేవస్థానంలోకి బయటి వారిని ఎవరిని వెళ్ళనీయకుండా కేవలం సభ్యులు మాత్రమే పోలీసులు లోపలికి పంపించారు. దేవస్థానం బయట కూడా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఈ నేపథ్యంలో దేవ స్థానంలో జరిగిన సత్రం కమిటీ సమావేశం తదనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. పెండేల వెంకటరావు అధ్యక్షుడిగాను, తాత శ్రీనివాస రావు సెక్రటరీగాను, శ్రీరామ్ రాజా జాయింట్ సెక్రెటరీ గాను, పెండ్యాల సుబ్బారావు వైస్ ప్రెసిడెంట్ గాను, బచ్చు సాంబ శివరావు జాయింట్ సెక్రటరీగాను, సభ్యులుగా నూకల రాధాకృష్ణమూర్తి, కొప్పురావూరి కిషోర్, మువ్వల సుబ్బారావు, డోగిపర్తి చంద్రశేఖర్, చందోలు రమేష్, మాజేటి కృష్ణ కిషోర్, కొల్లిపర రాధాకృష్ణమూర్తి, జక్క చంద్ర కృష్ణ ప్రసాద్, దేసు రవికుమార్, కూరపాటి రవికుమార్, మానేపల్లి చంద్రశేఖర్, మాలేపాటి తిరుమలరావు,తవ్వ నాగప్రసాద్, సింగరి కొండ ఆంజనేయులుతో కమిటీని ప్రకటించారు. తదుపరి సమావేశంలో ప్రమాణ స్వీకార తేదీని ప్రకటిస్తామని ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ తెలియజేసింది.

## రైతులకు తైవాన్ స్ప్రేయర్లు, బండ్ ఫార్మర్, రోటవేటరు పవర్ టిల్లరు అందజేత



అమర్తలూరు, రాష్ట్రవార్త: మండలంలోని వివిధ గ్రామాలలో వ్యవసాయ యాంత్రీకరణ కింద విత్తన గొర్రులు ఎదగొర్రులు తైవాన్ స్ప్రేయర్లు ,బండ్ ఫార్మర్ ,రోటవేటరు పవర్ టిల్లరు మొదలైన పరికరాలను రాయితీపై రైతులకు మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు అందజేశారు. దీనిలో భాగంగా అమర్తలూరు మండలం మొత్తం మీద వివిధ పరికరాల క్రింద 49అప్లికేషన్లుకు సంబంధించి మొత్తం రూ.24,49,380 ఖరీదు అయినా పరికరాలను వీటికి వ్యవసాయ శాఖ రాయితీ రూ.9,74,550 ఇవ్వడం జరిగింది. వీటిలో అమర్తలూరు గ్రామం కింద రూ35,000, మరియు తురిమెళ్ళ గ్రామానికి రూ1,38, 350 రాయితీ ఇవ్వటం జరిగింది. మండలం మొత్తం మీద ఎస్సీ కేటగిరీలో ఆరుగురు రైతులకు గాను రూ.1,24,000 రాయితీపై పరికరాలు అందజేయడం జరిగింది. వీటిలో 17 విత్తన గొర్రులు, ఏడు కల్టివేటర్లు ,రెండు బండ్ఫార్మర్లు, 19 తైవాన్ స్ప్రేయర్లు ఒక్క రోట వేటరు ఒక పవర్ టిల్లరు ఒక బ్రష్ కట్టర్ అందజేశారు.

## పూడిక తీయు పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్





తెనాలి, రాష్ట్రవార్త: పట్టణంలోని 23వ వార్డు చంద్రబాబు నాయుడు కాలనీలోని కళ్లు కొట్టు దగ్గర నుంచి వైకుంఠ పురం రైల్వే ట్రాకు వరకు మెయిన్ డ్రైనే కాలువలోని తుటాకు మరియు పూడికలు తీయించు పనులు పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తగ్గు చర్యలు ఇచ్చిన మునిసిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధికా రమేష్ కార్యక్రమం లో మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సునీల్ కుమార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఎం.సాంబశివరావు, శానిటరీ ఇన్సెసెక్టర్ ప్రసాద్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# సినిమా న్యూస్

## మూవీ రివ్యూ : ఓదెల-2 కరోనా కాలంలో ఓటీటీలో రిలీజైన సినిమా

'ఓదెల-2' మూవీ రివ్యూ నటీనటులు: తమన్నా భాటియా-వశిష్ఠ-హెబ్బా పటేల్-మురళీ శర్మ-శ్రీకాంత్ అయ్యంగార్- శరత్ లోహితశ్వ తదితరులు సంగీతం: అజనీష్ లోక్ నాథ్ ఛాయాగ్రహణం: సౌందర్ రాజన్ నిర్మాత: డి.మధు దర్శకత్వం: అశోక్ తేజ కథ-మాటలు-స్క్రీన్ ప్లే-దర్శకత్వ పర్యవేక్షణ: సంపత్ నంది కరోనా కాలంలో ఓటీటీలో రిలీజైన సినిమా.. ఓదెల రైల్వే స్టేషన్. ఇప్పుడా చిత్రానికి సీక్వెల్ తీసి పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేసింది సంపత్ నంది అండ్ టీం. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ చిత్రానికి స్క్రిప్ట్ అందించడంతో పాటు దర్శకత్వ పర్యవేక్షణ కూడా చేశాడు సంపత్. తమన్నా-వశిష్ఠ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి.

కథ: ఓదెల అనే ఊర్లో పెళ్లికూతుళ్లను అనుభవించి ప్రాణాలు తీయడం అలవాటుగా మార్చుకున్న తిరుపతి (వశిష్ఠ)ను అతడి భార్య అయిన రాధ (హెబ్బా పటేల్) చంపేస్తుంది. తిరుపతి చేసిన ఘోరాలన్నీ తెలుసుకున్న ఊరి జనాలు.. అతడి పాడె మోయడానికి కూడా ముందుకు రారు. అంతేకాక మరణానంతరం అతడి ఆత్మకు శాంతి చేకూరకుండా సమాధి శిక్ష విధిస్తారు. దీంతో ఆత్మగా మారిన తిరుపతి ఓదెల మీద పగబడతాడు. ఈ క్రమంలోనే కొత్తగా పెళ్లయిన రెండు జంటల ప్రాణాలు తీస్తాడు తిరుపతి. ఈ ఘటనలతో ఊరిలో కల్లోలం మొదలవుతుంది. ఈ ఘోరాలను ఎలా ఆపాలో తెలియక అల్లాడిపోతున్న సమయంలో చిన్న వయసులోనే ఆ ఊరి నుంచి వెళ్లిపోయి నాగ సాధువుగా మారిన భైరవి (తమన్నా) గురించి తెలుస్తుంది. ఊరి వాళ్ల కష్టాలను తెలుసుకుని ఓదెలకు వచ్చిన భైరవికి ఎదురైన అనుభవాలేంటి? ఆమె తిరుపతి ఆత్మను ఆపగలిగిందా? ఓదెలకు ప్రశాంతత చేకూరిందా? ఈ ప్రశ్నలకు తెర మీదే సమాధానం తెలుసుకోవాలి. కథనం-విశ్లేషణ: విలన్ ప్రేతాత్మగా మారి.. తన ఆత్మకు శాంతి లేకుండా చేసిన ఊరి మీద పగ తీర్చుకోవాలనుకుంటాడు. అందులో భాగంగా ముందుగా ఒక శోభనం గదిలోకి అడుగు పెడతాడు. పెళ్లికూతురు జుట్టు పట్టుకుని లాగితే చర్మం మొత్తం ఊడి వచ్చి తలంతా రక్తసిక్తమవుతుంది. విలన్ నెక్స్ట్ టార్గెట్.. మళ్లీ శోభనం జంటే. ఈసారి సెటప్ మొక్కజొన్న తోటలో. అక్కడ పెళ్లికూతురి నోట్లోకి మొక్కజొన్న కండెను కొట్టి చంపుతాడు. నోట్లో మొక్కజొన్న కండెతో కాలిన శవాన్ని ఒకటికి నాలుగుసార్లు చూపించి మరీ సన్నివేశాన్ని ముగిస్తారు. ఇంకో సీన్లో ఓ చిన్న పాప.. కత్తి తీసుకుని కథానాయిక తల నరికి చేత్తో పట్టుకుని తీసుకెళ్తుంది. ఇక పతాక సన్నివేశాల్లో తమన్నాను విలన్ హింసించే సన్నివేశాన్నయితే మాటల్లో వర్ణించడం కష్టం. విలన్ పాత్ర మీద ప్రేక్షకుల్లో కసి పెంచడానికి ఇలాంటి సీన్లు పెట్టి ఉండొచ్చేమో కానీ.. లేడీ క్యారెక్టర్ల మీద ఇంత తీవ్ర స్థాయి హింసను చూసి తట్టుకోవడం మాత్రం అందరి వల్లా కాదు. ప్రస్తుత 'పాన్ ఇండియా' ట్రెండుకు తగ్గట్లు ఓవైపు దేవుడు.. దైవదూత పాత్రలను.. దేవుడి తత్వాన్ని గొప్పగా చూపించడానికి చేసిన ప్రయత్నిస్తూ.. ఇంకోవైపు ఇలాంటి ఇబ్బందికర సన్నివేశాలు పెట్టడంలో ఆంతర్యమేంటో అర్థం కాదు. రెంటికీ పొంతన కుదరక 'ఓదెల-2' మిశ్రమానుభూతిని కలిగిస్తుంది. దైవ భక్తి వెర్సస్ దుష్ట శక్తి.. ఇది సక్సెస్ ఫుల్ సినిమా ఫార్ములాల్లో ఒకటి. తెలుగు సినిమా ఆరంభం నుంచి ఈ నేపథ్యంలో వందల సినిమాలు వచ్చి ఉంటాయి. ఈ మధ్య పాన్ ఇండియా స్థాయిలోనూ ఈ తరహా చిత్రాల ఊపు పెరిగిన నేపథ్యంలో సంపత్ నంది అండ్ టీం కూడా అదే బాట పట్టింది. ఐతే 'ఓదెల-2'ను చూస్తుంటే.. కథ పరంగా చాలా సినిమాలను అనుకరిస్తున్నట్లు కనిపిస్తుందే తప్ప.. ఏదీ ఆర్గానిగ్గా.. కొత్తగా కనిపించదు. 'అరుంధతి'కి దీనికి సంబంధం లేదని మేకర్స్ చెప్పుకున్నారు కానీ.. ముఖ్య పాత్రలన్నింటిలో ఆసినిమాతో పోలికలు కనిపిస్తాయి. వశిష్ఠ చేసిన తిరుపతి పాత్ర పశుపతి పాత్రకు రెప్లికాలా కనిపిస్తే.. తమన్నా క్యారెక్టర్ కొంతమేర అరుంధతిని గుర్తుకు తెస్తుంది. మురళీ శర్మ చేసిన పీరు సాయిబు క్యారెక్టర్.. డిట్టో షాయాజీ షిండే పాత్రలా అనిపిస్తుంది. ఇక ప్రేతాత్మగా మారిన విలన్ ఊరి మీద పగబట్టి ఒక్కొక్కరిని చంపుకుంటూ పోవడం.. ఎన్ని సినిమాల్లో చూశామో లెక్క లేదు. చిన్న సినిమా అయినా విజువల్స్‌లో.. గ్రాఫిక్స్‌లో భారీతనం చూపించడానికి ప్రయత్నించారు కానీ..



కొన్ని చోట్ల అవి శ్రుతి మించి.. కృత్రిమంగా తయారై ఈ కథలో సింక్ కాలేదనిపిస్తుంది. 'ఓదెల-2'లో కొన్ని ఆకర్షణలు.. ఆసక్తికర సన్నివేశాలు లేకపోలేదు. విలన్ పాత్రను బాగా డిజైన్ చేశారు. ఆరంభ సన్నివేశాలను బాగా తీర్చిదిద్దారు. చనిపోయిన విలన్ ఆత్మకు శాంతి చేకూరకుండా శిక్ష వేయడం.. అతను ఊరి మీద పగబట్టడం.. ఈ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు క్యూరియస్‌గా అనిపిస్తాయి. ఆరంభంలో కథకు బలమైన పునాది పడేలా చేస్తాయి ఈ సన్నివేశాలు. విలన్ ప్రేతాత్మగా మారి ఊరి మీద పగ తీర్చుకోవడం మొదలు పెట్టే వరకు అంతా బాగానే అనిపిస్తుంది. కానీ తర్వాత మాత్రం సన్నివేశాలు రిపీటెడ్ గా అనిపిస్తాయి. కొత్తదనం ఏమీ లేకుండా.. మరీ పచ్చిగా.. తీవ్ర హింసాత్మకంగా సాగే సన్నివేశాలతో విరామ సమయానికి 'ఓదెల-2' మిక్స్డ్ ఫీలింగే ఇస్తుంది. తమన్నా పాత్ర పాత్ర ప్రవేశంతో మళ్లీ కథనం కొంత ఊపందుకున్నట్లు కనిపించినా.. తర్వాత మళ్లీ మామూలే. నాగసాధువు అయిన హీరోయిన్.. ప్రేతాత్మ అయిన విలన్ ఒకరికొకరు సవాళ్లు విసురుకున్న సన్నివేశంలో సంభాషణలు మరీ సుదీర్ఘంగా.. పేలవంగా సాగి ఆసక్తిని చంపేస్తాయి. హీరోయిన్-విలన్ మధ్య రసవత్తర పోరును ఆశిస్తే.. ఇలా నేనది చేస్తా.. నేనిది చేస్తా అంటూ నాన్ స్టాప్ డైలాగులు చెబుతూ సవాళ్లు విసురుకోవడం ఏంటో అర్థం కాదు. ఐతే చివరి 20 నిమిషాల్లో మాత్రం 'ఓదెల-2' తిరిగి ట్రాక్ ఎక్కింది. శివుడితో ముడిపడ్డ పతాక సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. విజువల్ ఎఫెక్ట్స్ మాయాజాలం కూడా బాగానే పని చేసింది. ట్రెండుకు తగ్గ 'డివైన్' క్లైమాక్స్ తో 'ఓదెల-2' మార్కులు కొట్టేస్తుంది. కొన్ని ఎపిసోడ్ల వరకు హై ఇచ్చినా.. ఓవరాల్ గా 'ఓదెల-2' ఓ మోస్తరుగా అనిపిస్తుందంతే. నటీనటులు: 'ఓదెల-2'లో బెస్ట్ పెర్ఫార్మన్ నిస్సందేహంగా.. విలన్ పాత్ర చేసిన వశిష్ఠనే. ఊరి జనాలను వణికించే పాత్రలో ప్రేక్షకులకు భయం గొలిపేలా నటించడంలో అతను విజయవంతం అయ్యాడు. తనకు వాయిస్ పెద్ద అసెట్. దాంతోనే చాలా వరకు భయపెట్టాడు. తన అవతారం.. నటన కూడా ప్లస్ అయ్యాయి. నాగసాధువు పాత్రలో తమన్నా బాగానే చేసింది. పాత్రకు తగ్గట్లు తన లుక్ బాగుంది. కొన్ని సన్నివేశాల్లో బ్లాంక్ ఫేస్ పెట్టడం ఇబ్బందికరంగా అనిపించినా.. కొన్ని సీన్లలో తమన్నా తన ప్రతిభను చాటుకుంది. హెబ్బా పటేల్ గురించి చెప్పడానికేమీ లేదు. కీలకమైన సన్నివేశాల్లో తన నటన తేలిపోయింది. డబ్బింగ్ ఆర్టిస్టుతో చెప్పించిన డైలాగులు వింటుంటే ఏడుస్తున్నట్లు అనిపిస్తే.. ఆమె హావభావాలు నవ్వుతున్నట్లు ఉండడం చిత్రం. మురళీ శర్మ పాత్ర అనుకున్న స్థాయిలో లేదు. ఆయన నటన కూడా మొక్కుబడిగా సాగింది. శ్రీకాంత్ అయ్యంగార్ తక్కువ సన్నివేశాల్లోనే తన ప్రత్యేకతను చాటాడు. మిగతా నటీనటులంతా మామూలే. సాంకేతిక వర్గం: టెక్నికల్ గా 'ఓదెల-2' ఓకే అనిపిస్తుంది. అజనీష్ లోక్ నాథ్ పాటలన్నీ స్పీడ్ బ్రేకర్లే కానీ.. నేపథ్య సంగీతం మాత్రం సినిమాలో ఇంటెన్సిటీని పెంచడంలో ముఖ్య పాత్ర పోషించింది. విలన్ సంబంధిత సన్నివేశాల్లో ఆర్ఆర్ మోత మోగిపోయింది. 'మంగళవారం' సినిమాను గుర్తుకు చేసేలా సాగింది అజనీష్ లోక్ నాథ్ స్కోర్. సౌందర్ రాజన్ ఛాయాగ్రహణం బాగుంది. విజువల్స్ లో మంచి క్వాలిటీ చూపించాడు. ఈ సినిమా స్థాయికి విజువల్ ఎఫెక్ట్స్ లోనూ బాగానే భారీతనం చూపించారు. నిర్మాణ విలువలు సినిమా స్థాయికి ఎక్కువగానే ఉన్నాయి. ఈ సినిమాకు స్క్రిప్ట్ రాయడంతో పాటు దర్శకత్వ పర్యవేక్షణ కూడా చేసిన సంపత్ నంది కొన్ని చోట్ల తన మార్కు చూపించాడు. విలన్ పాత్రను తీర్చిదిద్దడంలో తన నైపుణ్యం కనిపిస్తుంది. కథ పరంగా మరీ కొత్తదనమేమీ లేదు. కానీ సన్నివేశాలను ప్రెజెంట్ చేసే విషయంలో కొంచెం నియంత్రణ పాటించాల్సింది. అశ్లీలత.. హింస తగ్గించాల్సింది. అశోక్ తేజ డైరెక్షన్ జస్ట్ ఓకే అనిపిస్తుంది.

**చివరగా: ఓదెల-2..**
**కొన్ని మెరుపులున్నాయ్**
**కానీ రేటింగ్ - 2.5/5.**

## పవన్ కాదు.. శ్రీ విష్ణు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్లోనే అత్యంత ఆలస్యం అయిన సినిమా.. హరిహర వీరమల్లు. ఈ సినిమా అనౌన్స్ చేసి ఐదేళ్లు దాటింది. దీని తర్వాత ప్రకటించిన 'భీమ్లా నాయక్' రిలీజై మూడేళ్లు దాటింది. కానీ ఇంకా 'హరిహర వీరమల్లు' విడుదలకు నోచుకోలేదు. ఇదిగో అదిగో అంటున్నారే తప్ప.. చెప్పిన డేట్‌ను అందుకోలేకపో తున్నారు. మార్చి 30 నుంచి వాయిదా వేశాక టీం ప్రకటించిన కొత్త డేట్.. మే 9. ఆ డేట్‌కు ఇంకో మూడు వారాలే సమయం ఉంది. కానీ ఇంకా షూటింగ్ పూర్తి కాలేదు. పవన్ మళ్లీ అనారోగ్యం పాలవడం, వేరే కారణాల వల్ల షూటింగ్‌కు హాజరు కావట్లేదు. దీంతో 'వీరమల్లు' మరోసారి వాయిదా పడడం అనివార్యంగా మారింది. ఇంకా అధికారికంగా ప్రకటించలేదు కానీ.. మే 9న సినిమా వస్తుందనే ఆశలు ఎవ్వరికీ లేవు. ఈ నేపథ్యంలో ఆ డేట్ మీద వేరే చిత్రాలు కర్చీఫ్‌లు వేయడం మొదలైంది. ముందుగా శ్రీ విష్ణు సినిమా 'సింగిల్' కోసం మే 9 డేట్‌ను ఎంచుకున్నారు. కార్తీక్ రాజు దర్శకత్వంలో గీతా ఆర్ట్స్, కల్య ఫిలిమ్స్ రూపొందిస్తున్న ఈ చిత్రాన్ని ఐకానిక్ డేట్‌లో రిలీజ్ చేయబోతున్నారు. గత ఏడాది 'స్వాగ్' మూవీతో పలకరించిన శ్రీ విష్ణు నుంచి రాబోతున్న కొత్త చిత్రమిది. ఇందులో ఒక క్రేజీ క్యారెక్టర్ చేస్తున్నాడు విష్ణు. ఈ మధ్యే వచ్చిన 'సింగిల్' టీజర్ ఆకట్టుకుంది. ఇందులో విష్ణు సరసన కేతిక శర్మతో పాటు 'లవ్ టుడే' ఫేమ్ ఇవానా నటిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ దాదాపు పూర్తి కావచ్చింది. ఇక ప్రమోషన్లు మొదలుపెట్టబోతున్నారు. మే 9 క్రేజీ డేట్ కావడంతో ఇంకా ఒకట్రెండు సినిమాలు అదే రోజున విడుదలయ్యే అవకాశాలున్నాయి. పవన్ బ్యాలెన్స్ పార్ట్ షూటింగ్ పూర్తి చేయడాన్ని బట్టి 'హరిహర వీరమల్లు' జులై లేదా ఆగస్టులో రిలీజయ్యే ఛాన్సుంది.




Printed, Published and Owned by: K. Ramesh Kumar, 1-37-4, Nazarpet, Tenal, A.P. Printed at Gayatri Printers, Ganganamapet, Tenali, Pin: 522201,
Email: rastravartha@gmail.com.Cell: 7799927776 RNI No. APTEL/2021/83298, CHIEF EDITOR: K.RAMESH KUMAR